# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

సోమవారం 29, డిసెంబర్ 2025


## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### మంత్రికి వినతిపత్రం అందజేసిన ఐఎన్టీయుసి నాయకులు

**తాండూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐఎన్టియుసి నాయకులు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబును ఐఎన్టియుసి ప్రతినిధుల బృందం కలిసింది. సింగరేణి కార్మికుల సొంత ఇంటి పథకము, పెర్క్స్ పై ఐటి రద్దు చేయుట గురించి సింగరేణి లో ఉన్న వివిధ సమస్యల గురించి చర్చించి పరిష్కారానికి చొరవ చూపాలని ఐఎన్టియుసి నాయకులు మంత్రిని కోరారు. కార్యక్రమంలో ఐఎన్టియుసి ప్రతినిధి బృందం నాయకులు కంపెల్ల సమ్మయ్య, పేరం శ్రీనివాస్, ప్రకాష్‌రావు, మాసాడి నారాయణ, శంకర్రావు, నరేందర్ పాల్గొన్నారు.



# కార్యదర్శులకు తప్పిన ఆర్థికభారం..





- తగ్గిన పని ఒత్తిడి
- సర్పంచుల రాకతో ఊరట
- రెండేళ్లుగా అదనపు విధులు

**కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీలకు రెండేళ్లుగా పాలకవర్గాలు లేక ప్రత్యేకాధికారుల పాలనలో కార్యదర్శులు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. కేంద్రం నుంచే వచ్చే నిధులు పూర్తిగా నిలిచిపోగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఎటూ సరిపోక గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఆర్థిక ఇబ్బందులు సైతం లెక్క చేయకుండా ముందుకు సాగి ప్రజలు, అధికారులు ప్రశంసలు అందుకున్నారు. గ్రామాభివృద్ధిలో సర్పంచ్, కార్యదర్శి అనేవి రెండు చక్రాల వంటివని చెప్పొచ్చు. సర్పంచులు లేకున్నా ప్రత్యేక అధికారులు నామమాత్రమే అయినా క్షేత్రస్థాయిలో ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న విషయం విధితమే. విధి దీపాల ఏర్పాటు, మంచినీటి పథకాల నిర్వహణ, శానిటే షన్, ట్రాక్టర్లకు డీజిల్ కొనుగోలు కోసం ఆర్థికంగా అవస్థలు పడాల్సి వచ్చింది. 2లో..

### ఉచిత కంప్యూటర్ శిక్షణను

## యువత సద్వినియోగం చేసుకోవాలి

✧ ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**



జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నట్లు ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నైపుణ్యంతో కూడిన యువతను తీర్చిదిద్దడం, వారికి మెరుగైన భవిష్యత్తును అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ శిక్షణలో సి, జావా, పైథాన్, హాత్మల్, సిఎస్ఎస్, హెచ్ టిఎంఎల్, సిఎస్ఎస్, విత్ జావా స్క్రిప్ట్, డిబిఎంఎస్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి కీలకమైన కోర్సులను ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 30 రోజుల పాటు ఇంటెన్సివ్ శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. శిక్షణ పూర్తయిన వెంటనే ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించి, అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత శిక్షణలో ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇతర వివరాలకు టాస్క్ ప్రాంతీయ కేంద్రం, టిటిడిసి, సెల్ 9502786438 సంప్రదించాలని కోరారు.

## సోలార్ పవర్ ప్రాజెక్ట్ కేకే ఓసిపి పరిశీలించిన డైరెక్టర్

☆ మందమర్రి ఏరియాలో డైరెక్టర్ కె. వెంకటేశ్వర్ల పర్యటన

**మందమర్రి, ప్రభాతవార్త**



మందమర్రి ఏరియా పర్యటనలో భాగంగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు మందమర్రి జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష సమావేశం మిగతా 2లో..

## గ్రంథాలయాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం



★ రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ రియాజ్

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

గ్రంథాలయాల్లో మౌలిక వసతులు కల్పించి వాటిని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ రియాజ్ అన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ ఎన్నికల భాగంగా జిల్లా కేంద్రానికి వచ్చిన

## కేంద్రంలో అధికారమే ధ్యేయంగా కాంగ్రెస్ కార్యకర్తలు శ్రమించాలి

☆ డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త**



2029 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం సాధించడమే ధ్యేయంగా కార్యకర్తలు శ్రమించాలని మంచిర్యాల డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ చౌక్‌లో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డిలు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో ఉన్న భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావాలని 1885 డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ పురుడు పోసుకుందని అన్నారు. తొలుత కాంగ్రెస్ పార్టీ మితవాద, అతివాద నాయకులతో తదుపరి మహాత్మా గాంధీ నాయకత్వంలో భారతదేశానికి స్వాతన్త్ర్య సిద్ధించే వరకు కాంగ్రెస్ పార్టీ అవిశ్రమంగా పోరాడిందన్నారు. స్వాతంత్ర్య అనంతరం జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ భవిష్యత్తుకి దిశా నిర్దేశం చేశారన్నారు. గత 78 సంవత్సరాల భారతదేశ చరిత్రలో మిగతా 2లో..

# కార్యదర్శులకు తప్పిన ఆర్థికభారం..

(మొదటిపేజీ తరువాయి)



చింతగూడలో చెత్తను తీయిస్తున్న పంచాయతీ కార్యదర్శి హరీష్

పంచాయతీల్లో నిధులు లేక వారికి వచ్చే వేతనం వెచ్చించడంతో పాటు అప్పులు చేయాల్సి వచ్చింది. ప్రధానంగా నిత్యం చెత్త సేకరణ కోసం వినియోగించిన ట్రాక్టర్లలో డీజిల్ పోయించడం ఇబ్బందిగా మారింది. రెండేళ్ల కొనసాగిన ప్రత్యేకాధికారుల పాలనలో కార్యదర్శులకు ఆర్థికభారంతో పాటు మానసిక ఒత్తిడికి గురయ్యారని చెప్పొచ్చు. ఎట్టకేలకు రెండేళ్ల తరువాత పంచాయతీలకు ఎన్నికలు జరిగి సర్పంచుల రాకతో కార్యదర్శులకు ఉపశమనం కలిగింది. నిధుల కొరత వేధించిన వెనకడుగు వేయకుండా ప్రజాసేవకే అంకితమైన పంచాయతీ కార్యదర్శులు నిజమైన గ్రామ పాలకులుగా ప్రజల్లో గుర్తింపు పొందారు. రెండేళ్ల పాటు ప్రజలకు అందుబాటు లో ఉండి అందించిన సేవలు నిజంగా హర్షనీయ మని ప్రజలు పేర్కొంటున్నారు.

### సొంత డబ్బులు ఖర్చు చేశాం: కుమ్మరి హరీష్, పంచాయతీ కార్యదర్శి, చింతగూడ

పంచాయతీల్లో నిధుల కొరతతో గ్రామాల్లో నెల కొన్న సమస్యల పరిష్కారానికి ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అత్యవసరమైన పనులకు మా వేతనాల నుంచి ఖర్చు చేశాం. అవి సరిపోక పోతే అప్పులు కూడా చేసినం. సర్పంచులు లేక పోవడంతో గ్రామ పాలన పూర్తిగా మాపై పడింది. సర్పంచులు రావడంతో ఆర్థికభారం తగ్గనుంది.

# కేంద్రంలో అధికారమే ధ్యేయంగా కాంగ్రెస్ కార్యకర్తలు శ్రమించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నో కీలకమైన చట్టాలను,పంచవర్ష ప్రణాళికలను, అభివృద్ధి పనులను చేసుకుంటూ ప్రపంచంలో కీలకమైన దేశంగా, అగ్రరాజ్యాలకు దీటుగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీ దోహదం చేసిందని అన్నారు. ప్రస్తుతము మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో అగ్ర నేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ల దిశా నిర్దేశంలో కాంగ్రెస్ పార్టీ బలంగా పుంజుకుందని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వివేక్ వెంకటస్వామిల నేత్రత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను నిత్యం ప్రజల్లో కి తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్ క్యాతనపల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ జంగం కళ,మాజీ కౌన్సిలర్లు పొలం సత్యం, పనాసా రాజు, పార్వతి విజయ, నాయకులు గోపతి రాజయ్య, గోపు రాజం, దీకొండ శ్యామ్ గౌడ్, గోపతి బానేష్, భీమా మల్లేష్, మేకల శ్రీనివాస్, భైర మల్లేష్, నాయకురాళ్లు పుష్ప, దీప, టౌన్ కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాదారంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

# గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

**తాండూర్, డిసెంబర్ 28, సుప్రభాతవార్త :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ గాంధీ పేరుని తొలగించాడని నిరసిస్తూ తాండూర్ మండలం మాదారం టౌన్షిప్ లో ఆదివారం మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. గాంధీ పేరుని తొలగించడానికి కాంగ్రెస్ పార్టీ ఖండిస్తున్నదన్నారు. ఉపాధి హామీ పథకం కూలీల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు మురళీధర్ రావు, బండి పోషం, పుట్ట శ్రీనివాస్, కాపర్తి సుభాష్, సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్రాజెక్ట్, కేకే ఓసిపి పరిశీలించిన డైరెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. అనంతరం జనరల్ మేనేజర్‌తో కలిసి ప్రాణహిత కాలనీ వద్ద ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ప్రాజెక్ట్‌ను సందర్శించి, అక్కడి బ్యాటరీ స్టోరేజ్ సిస్టంపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు నిర్వహణ, వినియోగంపై పలు సూచనలు చేశారు.తదుపరి కేకే ఓసిపికి వెళ్లి వ్యూ పాయింట్ నుంచి ఓపెన్‌కాస్ట్‌ను పరిశీలించి, పనుల పురోగతి, భద్రతా చర్యలపై అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేకే ఓసిపి ప్రాజెక్టు అధికారి మల్లయ్య, ఏరియా ఇంజనీర్ జె.ఏ.హెచ్., కేకే ఓసిపి మేనేజర్ కె. రామరాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ సంక్షేమానికి వెయ్యి కోట్లు కేటాయించాలి

**సారంగాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తెలంగాణ రాష్ట్రానికి చెందిన గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించాలని తెలంగాణ గల్ఫ్ వలస కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రానికి చెందిన సుమారు 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ తదితర దేశాల్లో పనిచేస్తూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా వారి సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు లేవని సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి. టీపీసీసీ అధ్యక్షుల, ఎమ్మెల్సీ బి మహేష్ గౌడ్, మంత్రి వాకిటి శ్రీహరి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీలు తక్కల్లపెల్లి రవీందర్‌రావు, ఎల్. రమణ, బీజేపీ ఎమ్మెల్యేలు కె. వెంకటరమణ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డిలను ఆదివారం గల్ఫ్ సంఘాల ప్రతినిధులు కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఎన్నారై శాఖకు ప్రత్యేక మంత్రి నియమించడంతో పాటు, సమగ్ర ఎన్నారై పాలసీతో గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరాయి. విదేశాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, సింగపూర్, మలేషియా వంటి దేశాల్లో మృతి చెందిన వారికీ ఇదే ప్రయోజనం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశాయి. గల్ఫ్ కార్మికుల పిల్లల విద్య, మానసిక-సామాజిక సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూచించాయి. అలాగే సీఎం ప్రవాసీ ప్రజావాణిను బలోపేతం చేయడం, ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం, నైపుణ్య శిక్షణ, పునరావాసం, అక్రమ రిక్రూట్మెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాయి. ప్రతి సంవత్సరం ప్రవాసి తెలంగాణ దివస్ నిర్వహించాలని, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిగా సేవలందించిన పి. శివ శంకర్ జన్మదినం ఆగస్టు 10న దీనిని అధికారికంగా జరపాలని కోరారు. ప్రవాసుల కోసం పీవీ ప్రవాసీ భవన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందులో గల్ఫ్ సంఘాల ప్రతినిధులు ప్రభాస్ మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర నాయకులు మంద భీమ్ రెడ్డి, సింగిరెడ్డి, నరేష్ రెడ్డి, అధ్యక్షులు స్వదేశీ పరికిపండ్ల తోట ధర్మేంద్ర, గజ్జల అశోక్, చిట్ల మధు, తోట రమేష్, రేణుక నయేల, మోత్కూరి నవీన్ గౌడ్, కొక్కుల నవీన్, సయ్యద్ మహబూబ్ పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠకులతో మాట్లాడి వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నిరుద్యోగులకు తమ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు. యువత చదువుకోవడనికి గ్రంథాలయాల్లో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. గ్రంథాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జి. సతీదేవి, సిబ్బంది సలీమ్, రామయ్య పాఠకులు పాల్గొన్నారు.

# గిరిజనులకు దుప్పట్ల పంపిణీ

**ఆసిఫాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**



ఏజెన్సీ ప్రాంతాలలో చలి పంజా విసురుతున్న నేపథ్యంలో ఆసిఫాబాద్ వాసవి క్లబ్, కుమురం భీం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ నాగేశ్వరరావుల ఆధ్వ ర్యంలో గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం ఆసిఫాబాద్ మండలంలోని కేర్గూడ, బుగ్గగూడాలోని గిరిజనులకు చలికాలం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఏపల్ పాడ్ గ్రామంలో హనుమాన్ ఆలయానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు రేకుల షెడ్డు నిర్మించి అందజేశారు. మారుముల గ్రామాల్లో వాసవి క్లబ్ సేవలను మరింత విస్తృతం చేస్తామని కుమురం భీం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఆసిఫాబాద్ వాసవి క్లబ్ అధ్యక్షులు పాత శ్రీనివాస్, చార్టెడ్ ప్రెసిడెంట్జు గంధం శ్రీనివాస్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**చింతలమానేపల్లి,డిసెంబర్ 28, ప్రభాతవార్త :**



మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన లెండుగురె నానక్క మృతి చెందగా, వారి కుటుంబానికి ఎస్ఆర్ఎస్ యూత్, పూలే సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. నిరుపేద కుటుంబం కావడంతో దినకర్మ ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎస్ఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్, సోషల్ మీడియా ద్వారా విరాళాలు సేకరించారు. ఆదివారం గ్రామ సర్పంచ్ దోంగ్రి సంతోష్ సమక్షంలో రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మోర్లే పాండురంగ్, మహేష్ గౌడ్, వార్డు సభ్యులు చిలుకయ్య, లక్మన్ గౌడ్, జుమిడి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో చట్ట ఉల్లంఘనలకు తావులేదు

**- డ్రంక్ అండ్ డ్రైవ్, డీజేలపై కఠిన చర్యలు....**

**- రోడ్లపై రచ్చ చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు : ఎస్సై రాజశేఖర్**

**మందమర్రి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు ఎస్సై రాజశేఖర్ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల పేరుతో చట్ట నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు, పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యువత ఉత్సాహం పేరుతో చేసే ప్రమాదకర విన్యాసాలు ప్రాణాపాయానికి దారి తీసే అవకాశం ఉందని, అలాంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు..

డిసెంబర్ 31 సాయంత్రం నుంచే పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద నిరంతర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లు తేలితే ఎలాంటి ఉపేక్ష లేకుండా వాహనాలను సీజ్ చేయడంతో పాటు, డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేయాలని రవాణా శాఖకు సిఫార్సు చేస్తామని పేర్కొన్నారు.

### డీజేలకు అనుమతి లేదు

పట్టణ పరిధిలో ఎలాంటి డీజే సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదని స్పష్టం చేశారు. అధిక శబ్దాలతో ప్రజలకు, వృద్ధులకు, రోగులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిని వెంటనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

### రేసింగ్‌లు, రాష్ డ్రైవింగ్‌పై క్రిమినల్ కేసులు..

బైక్‌లపై రేసింగ్‌లు చేయడం, సైలెన్సర్లు తొలగించి అతివేగంగా వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు.నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో శాంతియుతంగా, ఆనందంగా జరుపుకోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# పెరిక సంఘం మండల అధ్యక్షుడిగా బండి ప్రసాద్

**పెంచికల్ పేట్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**



పురిగిరి పెరిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం పెంచికల్ పేట్ మండల అధ్యక్షుడిగా బండి ప్రసాద్ ని నియమించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు అధ్యక్షుడు ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, కుల ఐక్యత, సంక్షేమ కార్యక్రమాలకు, యువతకు ప్రోత్సాహం అందించడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.



పెందూరు మారుతిను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి మాజీ ఎంపిటిసి

సిరికొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:

సిరికొండ మాజి జడ్పీటీసీ కుంరం చంద్రకళరఘురామ్ ఆధ్వర్యంలో వాయిపేట్ బిజెపి మాజీ ఎంపిటిసి పెందూరు మారుతి, నాయకులు పెందూర్ జలపతి, కినక జంగులకు నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా భోజ్జు పటేల్ సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే వెడ్మా బోజ్జు పటేల్ కండువాలు కల్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండలం మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, రషీద్, మాజి మండలం అధ్యక్షులు కంచం లక్ష్మణ్ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.



ఏలేటి రవీందర్ రెడ్డిను పరామర్శిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## ఏలేటి రవీందర్‌రెడ్డిను పరామర్శించిన ఎమ్మెల్యే

నేరడిగొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:

హైదారాబాద్‌లోని యశోద ఆసుపత్రి నేరడిగొండ సర్పంచ్ ఏలేటి రవీందర్ రెడ్డి భుజం శస్త్ర చికిత్స చేసుకొగా విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి అరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరాగ కొలుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూతురు అంత్యక్రియలకు హాజరైన ప్రముఖులు

సారంగాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:

ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సొంత గ్రామమైన దేగాంలో కూతురు సులోచన అంత్యక్రియలు జరిగాయి. మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తన కూతురైన సులోచనను అదే గ్రామంలో ఇచ్చి వివాహం చేశారు. శనివారం దమ్ము వచ్చినట్టు అయితుందని తెలపగా హుటాహుటిన హైదరాబాద్ తీసుకువెళ్లారు. మార్గమధ్యంలోని గుండెపోటు వచ్చి మరణించారని వైద్యులు, తెలిపినట్టు వారి బంధువులు తెలిపారు. ఆదివారం స్వాగ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు, కార్యకర్తలు హాజరైనారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, విట్టల్ రెడ్డిని పరామర్శించి ఓదార్చారు. మాజీ డిసిసిబి, వైస్ చైర్మన్రఘునందన్ రెడ్డి, మాజీ రైతు సంఘ జిల్లా మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ అయిర నారాయణరెడ్డి, జెడ్పిటిసి ఫోరం మాజీ అధ్యక్షుడు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, నిర్మల్ జిల్లా నాయకులు, పాత ఆదిలాబాద్ జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు, బంధువులు, ప్రజలు హాజరయ్యారు.



అంత్యక్రియలో పాల్గొన్న నాయకులు

# పుస్తక పఠనంతోనే విజ్ఞాన వికాసం

**- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:

సామాజిక మాధ్యమాలకు పరిమితం కాకుండా పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని గాంధీ పార్క్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పార్క్‌లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి పుస్తక పఠనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పుస్తకాలు మనిషికి నిజమైన నేస్తాలు. అవి ప్రపంచాన్ని పరిచయం చేయడమే కాక వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయన్నారు. ప్రస్తుత జీవనశైలిలో పుస్తక పఠనానికి దూరమవుతున్న తరుణంలో ఆ అలవాటును తిరిగి పెంపొందించడమే మరో గ్రంథాలయ ఉద్యమం లక్ష్యం అని అన్నారు. పార్కులు కేవలం వాకింగ్, వ్యాయామానికి మాత్రమే కాకుండా విజ్ఞాన కేంద్రాలుగా చర్చా వేదికలుగా మారాలనే ఉద్దేశంతోనే పార్క్ గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ప్రతి ఆదివారం కుటుంబంతో కలిసి పార్కుకు వచ్చి ప్రకృతి ఒడిలో పుస్తక పఠనం చేయాలని నగరవాసులను కోరారు. సెల్‌ఫోన్‌ల నుంచి పిల్లలను దూరంగా ఉంచి చదవడం, రాయడం, పుస్తక పఠనం వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. అక్షరాస్యత పెరగడం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్-2047 ʻరైజింగ్ తెలంగాణ్ణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పార్క్ గ్రంథాలయానికి అవసరమైన ఫర్నిచర్, పుస్తకాలు, మ్యాగజైన్స్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశామని, త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే నార్నూర్, గాడిగూడ ప్రాంతాల్లో పబ్లిక్ రీడింగ్ రూమ్‌లు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఇలాంటి ప్రశాంత వాతావరణం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ కవులు, రచయితలు తమ రచనలను వినిపించగా, విద్యార్థులు, సాహితీ ప్రియులు పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా అధికారులు, కవులు కలెక్టర్, అదనపు కలెక్టర్, శిక్షణ కలెక్టర్‌లను శాలువాలతో సత్కరించి పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డివైఎస్ఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, పాఠకులు అశోక్, ఆశన్న, రాజవర్ధన్, మురళీధర్, ప్రముఖ కవులు, రచయితలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా



సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై మహేందర్

## సెల్ ఫోన్ అప్పగింత

వాంకిడి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

వాంకిడి మండలం హనుమాన్ టెంపుల్ ఏరియా కు చెందిన కృష్ణ వివో మొబైల్ వాంకిడి మార్కెట్ ఏరియాలో పోవడం వల్ల వాంకిడి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా పోలీసు పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఆదివారం బాధితుడి కి అప్పగించారు. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ ఐ మహేందర్ మాట్లాడుతూ మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన ప్రతి ఒక్కరూ కూడా త్వరగా స్పందించి సిఇఐఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది తెలియజేశారు. సీఇఐఆర్ పోర్టలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్ ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు.

## సీనియర్ సిటిజెన్లకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

**- రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ**

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ సిటిజెనన్లకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని సీనియర్ సిటిజెన్ల రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిఎపారు. సీనియర్ సిటిజన్ల సంఘం కార్యదర్శి మార్త సత్యనారాయరాష్ట్ర అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అనేక జిల్లాలలో సీనియర్ సిటిజెన్ల పై పలురకాల వేధింపులు, అనాదరణ కేసులు రోజు రోజుకు పెరిగి పోతున్నాయని ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో సీనియర్ సిటిజెన్లతో సలహాకమిటీలు ఏర్పాటు చేయాలని, బాధితులు అందుబాటులో ఉన్న సీనియర్ సిటిజెన్ల, రెవెన్యూ ఆర్‌డిఓల, పోలీసుల సహాయ సహకారాలు తీసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. నాయకులు కలికోట రమణయ్య, యు. నారాయణ, ఆకుల నాగేశ్వరావు, కోటేశ్వరరావు, చిలుక లక్ష్మినారాయణ, నర్సింహులు తదితరులు ఉన్నారు.

## పతంగిల దుకాణాలను తనిఖీ చేసిన అటవి శాఖ అధికారులు

తాండూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :



దుకాణాన్ని తనిఖీ అటవీ శాఖ అధికారులు

మండల కేంద్రంలో గల పతంగిలు విక్రయించే దుకాణాలను ఆదివారం అటవీ శాఖ అధికారులు తనిఖీ చేశారు. ప్రాణాంతకమైన చైనీస్ మాంజ విక్రయించకూడదన్నారు. చైనీస్ మాంజ వాడడం వలన పక్షులకు, మనుషులకు ప్రాణాపాయం కలుగుతుందని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సువర్ణ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భాస్కర్ పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తాం

**- జాతర నిర్వహణ కమిటి తుమ్మ రమేష్**

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త

కాగజ్‌నగర్‌లోని పెద్దవాగు సమీపంలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందుల ఏకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని జాతర నిర్వహణ కమిటి అధ్యక్షుడు తుమ్మ రమేష్ అన్నారు. ఆదివారం 2026 జనవరి లో 28,29,30,31, తేదీలలో జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహించుటకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తుమ్మ రమేష్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు చేయాలని, త్రాగునీటి, పారిశుధ్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా జాతర నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు, రాజు కుమార్, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్, ట్రెజరర్ అవదుతా శ్రీనివాస్, వైఎస్ ప్రెసిడెంట్ పిరింసింగుల శ్రీనివాస్ బోమెల వెంకటేష్, దొంతమల్ల వెంకటేష్. కోట శంకర్. రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాతర నిర్వహణ కమిటి అధ్యక్షుడు తుమ్మ రమేష్

# మీడియాను విభజించి పాలించే విధానం వద్దు

**- జీవో 252పై వెనక్కి తగ్గకపోతే ఉద్యమిస్తాం - బీఎస్పీ హెచ్చరిక**

**మందమర్రి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 252ను తక్షణమే ఉపసంహరించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. జీవో 252 ద్వారా జర్నలిస్టులను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాగా విభజించి పాలించే విధానం సరికాదని, ఇది మీడియా వర్గాల్లో అనవసర విభేదాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. జర్నలిస్టులందరికీ సమానంగా అక్రిడేషన్ కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ఎన్నో కష్టనష్టాలను భరిస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ అనేది కేవలం గుర్తింపు మాత్రమే కాకుండా వారి వృత్తి స్వేచ్ఛ, గౌరవానికి సంబంధించిన అంశమని తెలిపారు. జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేసే ఎలాంటి నిర్ణయాలనైనా బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. జీవో 252ను వెంటనే ఉపసంహరించి, జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



బోరిగాం సర్పంచ్‌ను సన్మానిస్తున్న హరిజన సంఘసభ్యులు

## బోరిగాం సర్పంచ్‌ను సన్మానించిన హరిజన సంఘసభ్యులు

**సారంగాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**

మండలంలోని బోరిగాం గ్రామ సర్పంచ్‌గా బొబ్బిలి గోదావరి శ్రీనివాస్‌ను ఆదివారం హరిజన సంఘం (మాదిగ) సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం అందరి సహాయ సహకారాలు తీసుకొని అభివృద్ధి పథంలోనికి గ్రామాన్ని నడుపుతామని తెలిపారు.



మాల విరమణ చేస్తున్న ఎమ్మెల్యే

## స్థానిక ఎమ్మెల్యే దంపతుల మాల విరమణ

**ఆసిఫాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**

అయ్యప్ప మాల ధరించి 41 రోజులపాటు నియమ నిష్ఠలతో దీక్ష పూర్తి చేసుకుని శబరిమలై దర్శనానంతరం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి దంపతులు మాలవిరమణ చేశారు. ఆలయ పూజారి నాగేశ్వరరావు శర్మ ప్రత్యేక పూజలు చేసి వారితో మాలవిరమణ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో ఎంతో ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు శ్యామ్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల టెట్‌పై చట్ట సవరణ చేయాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**

2010 కంటే ముందు ఎంపికైన ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్ట సవరణ చేయాలని ఎస్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుర్క మాణిక్ రావు, చునార్కర్ తుకారంలు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్టియు భవన్ లో నిర్వహించిన మొదటి జిల్లా కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010 కంటే ముందు ఎంపికైన ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి అనేది తొలగించాలన్నారు. దీనికోసం కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి మంజూరు చేయాలన్నారు. విరమణ పొందిన ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మె కాలానికి వేతనం చెల్లించాలన్నారు. జనవరిలో టెట్ రాసే ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కౌన్సిలర్ సంజయ్ కుమార్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బాధిరావు, జిల్లా ఆర్థిక కమిటీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భీమయ్యాక్ స్వామి దేవస్థానము మహా జాతర గోడ పత్రుల ఆవిష్కరణ

**కెరమెరి డిసెంబర్ 28 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో తిర్యాణి మండలంలోని శ్రీ దంతాన్ పల్లి గ్రామంలో జరిగే శ్రీ దంతాన్ పల్లి భీమయ్యాక్ స్వామి మహా జాతర మహోత్సవ గోడ పత్రులను మాజీ ఎంపీపీ మోతిరం, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం, కేరమేరి సర్పంచ్ పెందుర్ ఆనంద్ రావు ఆదివారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాథోడ్ అంబాజీ మాజీ ఎంపీటీసీ ఇష్తికార్ అహ్మద్, బాలాజీ, ధర్ము, రూపులల్, ఇసాక్, గాయక్వాడ్ రాంచందర్, పోషన్న తదితరులు పాల్గొన్నారు.



## పెగడపల్లి గ్రామంలో పర్యటించిన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి

**జైపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త**



జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఈడి చిరంజీవి ఆదివారం ప్రభావిత పెగడపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామ సర్పంచ్ రామగిరి రామన్నతో కలిసి గ్రామంలో కలియ తిరిగి మౌళిక వసతులను పరిశీలించారు. త్వరలో పెగడపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, బస్టాండ్, ఓపెన్ జిమ్ నిర్మాణం, స్మశాన వాటిక వద్ద బోర్‌వెల్ ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. గ్రామ సంక్షేమం, అభివృద్ధి, మౌలిక వసతుల, సౌకర్యాల కల్పనకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తుందని తెలిపారు. అలాగే గ్రామంలోని నిరుద్యోగ యువతకు త్వరలో ఉద్యోగుల అవకాశాలకు రూపకల్పన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సివిల్ డీజిఎం తదితరులు పాల్గొన్నారు.

## మట్టి లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

**జైపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

జాతీయ రహదారి పనులకు మట్టిని రవాణా చేస్తున్న లారీలను ఆదివారం బెజ్జాల గ్రామస్థులు అడ్డుకున్నారు. పరిమితికిమించి మట్టి లోడుతో లారీలు గ్రామం ప్రక్కనుండి వేగంగా రాకపోకలు సాగిస్తుండటంతో ఇళ్లల్లోకి దుమ్ము చేరుతుందని మండి పడ్డారు. రోడ్లకు నీళ్లు కొట్టకపోవడంతో లారీల దుమ్ము వల్ల వరి నారు, పత్తి, కంది సాగు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దళితవాడ నుంచి ప్రధాన రహదారికి వెళ్లే దారి గుంతలమయ వుతున్నాయని అన్నారు. ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా పట్టించుకొని దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.





పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న విద్యార్థులు

## పారిశుద్ధంపై విద్యార్థులకు అవగాహన

**నార్నూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**

నార్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ శిభిరం ఆదివారం రెండో రోజుకు చేరుకుంది. మహాగావ్ షేకుగూడ గ్రామ సమీపంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి బాలాజీ కాంబ్లే విద్యార్థులకు పారిశుద్ధంపై అవగాహన కల్పించారు. వారం రోజుల పాటు శిభిరం జరగనుందని ఆయన పేర్కొన్నారు.

## శ్రీరాంపూర్ వేదికగా సింగరేణి స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

**- 30న ప్రారంభించనున్న జీఎం మునిగంటి శ్రీనివాస్**

**నస్పూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

శ్రీరాంపూర్ ఏరియాలోని శాంతి స్టేడియం వేదికగా ఈ నెల 30, 31 తేదీలలో సింగరేణి సంస్థ స్థాయి అథ్లెటిక్స్ పోటీలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ వెల్లడించారు. ఆదివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ క్రీడా సంబరాలను 30వ తేదీన జీఎం స్వయంగా ప్రారంభించనున్నారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల నుండి క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నారు. వీరిని మొత్తం ఆరు జట్లుగా విభజించి పోటీలను నిర్వహించనున్నారు. ఈ రెండ్రోజుల పాటు పురుషులకు, మహిళలకు విడివిడిగా అథ్లెటిక్స్, రన్నింగ్ పోటీలు నిర్వహించనున్నారు. వీటితో పాటు ప్రత్యేకంగా పురుషులకు ఈత పోటీలు, మహిళలకు త్రో బాల్ పోటీలను ఏర్పాటు చేశారు. క్రీడాకారులందరికీ మెరుగైన వసతులు కల్పించేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జీఎం వివరించారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలను సింగరేణి జట్టుకు ఎంపిక చేస్తామని జీఎం తెలిపారు. ఇక్కడ ఎంపికైన వారు జాతీయ స్థాయిలో జరిగే కోల్ ఇండియా అథ్లెటిక్స్ పోటీలలో సింగరేణి సంస్థ తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య బృందం

**పెంచికల్ పేట్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**

ఆర్యవైశ్య మహాసభ కొమరం భీం జిల్లా క్యాలెండర్ ను మండలంలోని ఎల్కపల్లి రామాలయంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఘనపురం సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ సంఘ ఐక్యతను మరింత బలపరిచి సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చిలువేరు భాస్కర్, ప్రధాన కార్యదర్శి రావుల కృష్ణ సంఘ సభ్యులు వెంకటేష్, బాపూజీ, రామన్న, శ్రీనివాస్, హరికృష్ణ, సాయి తేజ, శ్రీకృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**మంచిర్యాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని మంచిర్యాల ఎమ్మెల్యే నివాసం వద్ద మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేఖమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మహిళా నాయకురాలకు, కార్యకర్తలకు, అచల భారతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**వేమనపల్లి, డిసెంబరు 28, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్బవ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో ఆదివారం మాజీ జడ్పీటీసీ ఆర్. సంతోష్ కుమార్, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కాంగ్రేస్ పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ అని, స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీలు ఆకుల లింగాగౌడ్, కుర్రు వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీలు ఒడిల రాజన్న, ఆత్రం గణపతి, సర్పంచ్‌లు చెన్నూరి సమ్మయ్య, వుప్పలపు సాయికృష్ణ, కొట్రంగి శ్రీనివాస్, దుర్గం భాగ్యలక్ష్మి తిరుపతి, అలం లక్ష్ముమ్మణ్, ముల్కల్ల శ్రీలత సత్యనారాయణ, దందేర మహేష్ మాజీ సర్పంచులు గాలి మధు, కొరకొప్పుల మధుకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

**తాండూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

మండలంలోని మాదారం టౌన్షిప్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను డిసిసి ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా పాలన ప్రజా సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు కేక్ కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు మురళీధర్ రావు, మామిడాల రాజేశం కాపర్తి, సుభాష్, రత్నాకర్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**సిరికొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**

సిరికొండ మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గాంధీ చౌక్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ అని స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు దత్తు, కొండాపూర్ సర్పంచ్ లక్ష్మన్, ఉపసర్పంచ్ తోకల రాజు, వార్డ్ మెంబెర్స్ షేక్ ఇమామ్, కొస్బె రామారావు, ఆన్సరీ ముక్రం, మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, సిరికొండ సిరిసంపదలు గ్రామ సమాఖ్య చైర్మన్ గొర్బండ్ ప్రకాష్, శితిదిళీ మాజి డైరక్టర్ గొర్ల రాజన్న, మాజీ యూత్ మండలం అధ్యక్షులు కంచం లక్ష్మన్, రషీద్, జెల్ల భూమన్న, నర్సయ్య, గంగాధర్, ఎల్లయ్య, కిష్టయ్య, తోకల శ్రీను, శంకర్, రాములు, సంజయ్, తిరుపతి, పోషన్న, భీమన్నా, సంటి పెద్దోడు, మల్లయ్య, శంకర్, రోహిదాస్, లక్ష్మన్, సబ్బీర్, జవహర్. జావీద్, సమీర్, పోషన్న, నాగన్న, నివార్తి, మహిళా సుంకిడి అధ్యక్షురాలు రాథోడ్ శ్రీలత, కార్యకర్తలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



మాదారంలో కేక్ కట్ చేస్తున్న నూతనంగా ఎన్నికైన సర్పంచులు



## చైనీస్ మాంజా అమ్మినా, వాడినా చట్టరీత్యానేరం

### - తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్

**తాండూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**



తాండూర్ ఎస్సై
కిరణ్ కుమార్

చైనీస్ మాంజా అమ్మిన, వాడిన చట్టరిత్య నేరమని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నైలాన్/ సింథటిక్ దారంతో, గాజుపొడితో తయారు చేయడం వలన అత్యంత ప్రాణాంతకమన్నారు. ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్తున్నప్పుడు చైనీస్ మాంజా మెడకు, ముఖానికి తగిలితే తీవ్రమైన గాయాలు, రక్తస్రావం జరిగే ప్రమాదం ఉందన్నారు. దారం చాలా సన్నగా ఉండటంతో గాలిలో వేలాడుతున్నట్టు కనిపించదన్నారు. వాహనదారులు పూర్తి ముఖాన్ని కవర్ చేసే విండ్ షీల్డ్ ఉన్న హెల్మెట్ ధరించాలని, ఫ్లైఓవర్లు, గాలిపటాలు ఎక్కువగా ఎగిరే ప్రాంతాల్లో వేగం తగ్గించాలని సూచించారు. చైనీస్ మాంజా ఎవరైనా అమ్మిన, వాడిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లు కోపంగా ఉంచుతామని ఎస్సై హామీ ఇచ్చారు.

## నేటి నుంచి ప్రజావాణి యధాతథం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు 2025 తరువాత గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రమాణ స్వీకారం కార్యక్రమం ముగించుకుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 29వ తేదీ నుండి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రజావాణి కార్యక్రమం యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆదివారం తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు.

## వరికుప్ప దహనం కేసులో ముగ్గురిపై కేసు నమోదు

**బెజ్జూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**




వివరాలు వెల్లడిస్తున్న సిఐ

బెజ్జూర్ మండల పరిధిలో జరిగిన వరికుప్ప దహనం ఘటనకు సంబంధించిన వివరాలను సిఐ సంతోష్ కుమార్ ఆదివారం బెజ్జూర్ పోలీస్ స్టేషన్లో వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జైనూర్ కు చెంది రాథోడ్ సుధాకర్, ఇతనికి ఉట్నూర్ కు చెందిన రాథోడ్ ఆకాష్, నునావత్ వినయ్ కుమార్ సహకరించినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. కుటుంబ వివాదాల కారణంగా కక్ష పెంచుకున్న ప్రధాన నిందితుడు తన స్నేహితులతో కలిసి ముందస్తు పథకం ప్రకారం నేరానికి పాల్పడ్డాడు. డిసెంబర్ 6వ తేదీన హైదరాబాద్ నుండి కాగజ్‌నగర్‌కు చేరుకొని, అక్కడ నుంచి తన ఇద్దరు స్నేహితులతో కలిసి మద్యం సేవించి, అందుగులగూడ (ఊటుపల్లి) గ్రామ శివారులో ఉన్న పొలంలో కుప్పగా పెట్టిన వరికుప్పకు సాయంత్రం సుమారు 6.45 గంటల సమయంలో నిప్పంటించాడు. నేరం అనంతరం ముగ్గురు మోటార్ సైకిల్‌పై అక్కడి నుంచి పరారయ్యారు. సంఘటన తర్వాత నిందితుడు తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసి తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ, టవర్ లోకేషన్, కాల్ డీటెయిల్ రికార్డులు (దిదీళ్బి), సాంకేతిక ఆధారాలు మరియు సాక్షుల సమాచారం ఆధారంగా అతని ఆచూకీని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి నేరానికి సంబంధించిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, కేసులో మరింత లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు. ప్రజా ఆస్తులకు నష్టం కలిగించే ఇటువంటి నేరాలపై కఠిన చర్యలు తప్పవని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సర్తాజ్ పాష, సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కార్డుదారులకు ఉచిత వైద్య పరీక్షలు

**తాండూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం సీ.ఎస్.సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన కార్మికులకు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు మొత్తం 16 రకాల వైద్య పరీక్షలు చేశారు. ఇందులో సీబీసీ, బ్లడ్ షుగర్, ఎల్ఎఫ్టీ, ఆర్ ఎఫ్టీ, యూరిన్ టెస్ట్, ఈఎస్ఆర్, ట్రైడ్, హెచ్ఐవీ, హెపటైటిస్‌బి, హెపటైటిస్‌సీ, వీడి ఆర్ఎల్, బ్లడ్ గ్రూపింగ్, విటమిన్ డి3, హెచ్బీఏ1సీ, సీఈఏ తదితర పరీక్షలు నిర్వ హించారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నిర్ధారణ లక్ష్యంగా ఈ శిబిరం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. లేబర్ కార్డు కలిగి ఉన్న కార్మికులు ఈ వైద్య శిబిరం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్మికుల ఆరోగ్య భద్రతకు సమయానికి పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని వైద్యులు పేర్కొన్నారు, లేబర్ కార్డు లేని కార్మికులు మీసేవ ద్వారా అన్ లైన్ చేసుకుని కార్డు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి రవితేజ, సిబ్బంది దివ్య, సంపత్ పాల్గొన్నారు.



లేబర్ కార్డుదారులకు వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం